నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
24 శుక్రవారం, మే 2024 పేజీలు: 08

# తాళ్లపాకలో వైభవంగా శ్రీవారి కల్యాణం

**భక్తులకు శరణాగతి నేర్పిన అన్నమయ్య : విశాఖ శారద పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్రస్వామి స్వామీజీ**







కడప, మేజర్‌న్యూస్ : శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 616వ జయంతి ఉత్సవాలు గురువారం అన్నమయ్య జిల్లా తాళ్ళపాకలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తాళ్లపాకలోని ధ్యానమందిరం వద్ద ఉదయం శ్రీవారి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. విశాఖ శారద పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్రస్వామిస్వామీజీ పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు వేద పండితులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను కల్యాణవేదిక వద్దకు తీసుకొచ్చారు. శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుల్లో ఒకరైన శ్రీ వేణుగోపాల్ దీక్షితుల ఆధ్వర్యంలో ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. పుణ్యహవచనం, పవిత్రహోమం, కంకణధారణ, మాంగళ్యధారణ, మంగళాశాసనం ఘట్టాలతో శ్రీవారి కల్యాణం జరిగింది. చివరిగా నక్షత్రహారతి, మంగళహారతి కార్యక్రమంతో కల్యాణం ముగిసింది. భక్తులకు టీటీడీ మంచినీరు, మజ్జిగ, ప్రసాదాలు అందించింది. శ్రీవారి కల్యాణం అనంతరం పెద్దసంఖ్యలో భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్రస్వామిస్వామీజీ అనుగ్రహభాషణం చేస్తూ, భగవంతుని తత్వాన్ని తెలుసుకునేందుకు శరణాగతి తప్ప మరో మార్గం లేదని భక్తులకు అన్నమయ్య తెలియజేశారన్నారు. 600 సంవత్సరాలకు పూర్వమే శ్రీవారి తత్వాన్ని, భక్తి, ప్రపత్తి, శరణాగతిని సామాన్యులకు అర్థమయ్యేలా చెప్పారన్నారు. భగవంతునిపై పూర్తి విశ్వాసంతో నామసంకీర్తనం చేస్తే ముక్తి కలుగుతుందని అన్నమయ్య కీర్తనల ద్వారా అవగతమవుతుందని వివరించారు. అంతకుముందు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఉదయం 9 నుండి 10 గంటల వరకు సప్తగిరి సంకీర్తనా గోష్ఠిగానం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు తిరుపతికి చెందిన శ్రీ ఉదయభాస్కర్, శ్రీమతి హేమమాలిని సంగీత సభ, రాత్రి 7 గంటలకు 4లో

# కౌంటింగ్ నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు

**ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు అన్ని ఏర్పాట్లతో కౌంటింగ్‌కు సన్నద్ధం**

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్**



రాయచోటి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లా కేంద్రంలోని కౌంటింగ్ కేంద్రంలో ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి వివరించారు. గురువారం విజయవాడలోని సచివాలయం నుండి సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు భద్రతా చర్యలు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్‌తోపాటు డిఆర్వో సత్యనారాయణ రావు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ముందుగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ చిన్న చిన్న సంఘటనలు మినహా అందరి సమిష్టి కృషి, భాగస్వామ్యంతో ఈనెల 13న రాష్ట్రంలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని, అదే స్ఫూర్తితో జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి ప్రణాళిక మేరకు పటిష్టమైన ఏర్పాట్లు చేసుకొని కౌంటింగ్ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ త్వరితగతిన ఖచ్చితమైన ఫలితాలను ప్రకటించేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. కౌంటింగ్ సందర్భంగా ముందస్తుగా పటిష్టమైన భద్రత, బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పాత్రికేయులకు ప్రత్యేకంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ ఎలక్షన్‌సెల్ సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు సిద్ధం

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి విజయ్ రామరాజు**

**కలెక్టర్లతో సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా**

కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లాలో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు జిల్లా కౌంటింగ్ కౌంటింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేసామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి. విజయ్‌రామరాజు పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి సాధారణ ఎన్నికలు - 2024లో భాగంగా కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, భద్రతా చర్యలు తదితర అంశాలపై.. రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా.. అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి విజయ్‌రామరాజుతోపాటు జిల్లా ఎలెక్షన్ కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకులు, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్, ఏఎస్పీ సుధాకర్ లు హాజరయ్యారు. ఇందులో ముందుగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ చెదురుమ దురు సంఘటనలు మినహా అందరి సమిష్టి కృషితో ఈ నెల 13న రాష్ట్రంలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో వచ్చే నెల 4 న జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేసుకుని విజయ వంతంగా నిర్వహించాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను ఆయన కోరారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఖచ్చితమైన



ఫలితాలను త్వరితగిన ప్రకటించేలా అన్ని ముందస్తు ఏర్పాట్లు ప్రణాళికా బద్ధంగా చేసుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను ముందుగానే చేసుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపులో ఎటువంటి వివాదాలకు తావులేకుండా సంబందిత వివరాలను అంటే ఏ రోజు న, ఎన్ని గంటలకు, ఎన్ని టేబుళ్లపై ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతున్నది అనే వివరాలను వ్రాతపూర్వకంగా సంబందిత అభ్యర్థులకు, ఎన్నికల ఏజంట్లకు ముందుగానే తెలియ జేయలన్నారు. పాత్రికేయులకు ప్రత్యేకంగా

# గరుడ వాహనంపై చెన్నకేశవ స్వామి

**ఆలయ పురవీధుల్లో సాగిన వాహన సేవ**



8 లో

# బడి ఈడు దివ్యాంగుల పిల్లల నమోదు కార్యక్రమం



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట మండలంలో దివ్యాంగుల పిల్లల నమోదు కార్య క్రమాన్ని సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ముమ్మ రంగా చేపట్టారు. గురువారం సమగ్ర శిక్ష అభియాన్ లో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకాష్ రెడ్డి, జిల్లా సహిత విద్యా కోఆర్డినేటర్ జనార్ధన్, మండల విద్యాశాఖ అధికారులు రెడ్డి శేఖర్, బీమేశ్వరాచారి, ఆదేశాలతో స్థానిక భవిత దివ్యాంగుల కేంద్రంలో పనిచేస్తున్న రిసోర్స్ టీచర్ బాలాజీ మండలంలోని దివ్యాంగుల పిల్లలను గుర్తించి, వారిని పాఠశాలలో చేర్పించి, వారిలో మానసిక చైతన్యం కలిగించే విధంగా కార్యక్రమం చేపట్టా రు. దివ్యాంగుల గుర్తింపు సర్వేలో భాగంగా బి. కొత్తకోట పట్టణం, మండలం లోని బడికాయలపల్లి, గట్టు, బీరంగి గ్రామాలలో దివ్యాంగుల పిల్లలను 13 మందిని గుర్తించినట్లు భవిత కేంద్రం నిర్వాహకులు బాలాజీ తెలిపారు. దివ్యాంగుల పిల్లలకు రవాణా భత్యం కింద నెలకు రూ.300, ఎస్కార్ట్ అల వెన్స్ ఫిజియోథెరపీ, స్కాలర్ షిప్స్, వారికి కావాల్సిన ఉపకరణాలు అందించు సౌకర్యాలు గురించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మండలంలో ఏ ఒక్కరూ పాఠశాలలకు దూరంగా ఉండకూడదని ఈ సర్వేలో అందర్నీ గుర్తించి పాఠశాలలో చేర్పించి వారికి మానసిక చైతన్యం, విద్యాభ్యాసం కలిగించడమే భవిత కేంద్రం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మవారి జాతర, తిరునాళ్లకు అనుమతి తప్పనిసరి



తంబళ్లపల్లె , మేజర్ న్యూస్ , మే23 : తంబళ్లపల్లె మండలంలో నిర్వహించే అమ్మవారి జాతర,తిరునాళ్లకు ముందస్తుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ శివకుమార్ సూచించారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున జాతర్లలో బాణాసంచా పేల్చటం, ఎటువంటి డీజే లు,ఆర్కెస్ట్రా,రికార్డు డాన్సలకు అనుమతి లేదన్నారు. చాందిని బండ్లలో మైకు సెట్లు పెట్టే నిర్వా హకులు తప్పనిసరిగా డీస్పీ వద్ద ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఇళ్ల వద్ద అక్రమంగా బాణాసంచా నిల్వ చేసుకోకూడదన్నారు.. ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో పోలీసుల అనుమతితో జాతర్లను నిర్వహించుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# వైయస్ రాజారెడ్డి 26వ వర్ధంతి వేడుకలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తండ్రి వైయస్ రాజారెడ్డి 26వ వర్ధంతి వేడుకలను గురువారం పులివెందులలో వైయస్సార్సీపి నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పులివెందుల మున్సిపల్ ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రాజారెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పులివెందుల పంచాయితీకి అప్పట్లో వైయస్ రాజారెడ్డి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం వైయస్ కుటుంబ సభ్యుల స్మశాన వాటికలో రాజారెడ్డి సమాధిపై పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు.

# క్షయ వ్యాధి నివారణకు టీకాలు



ములకలచెరువు, మేజర్ న్యూస్, మే 23: ములకలచెరువు మండలంలోని సచివాలయాలలో గురువారం బాసిల్లస్ కాల్మెట్-గురిన్ (బిసిజి) వాక్సిన్ అనేది ప్రధానంగా క్షయ వ్యాధిని నిరోధించటానికి టీ బి వ్యాధి రాకుండా 60 సంవత్సరాలు పై బడిన వారికి మండలంలో 15 సచివాలయం పరిధిలో 489 మందికి డా .రేష్మ ,మరియు డా .జాహ్నవి రెడ్డి ఆధ్వర్యంలో టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీబీ వ్యాధి వచ్చి నయం అయిన వారికి ఇంటీలోని వారికి,పొగ త్రాగే వారికి బీసీజీ వాక్సిన్ ప్రభుత్వం అందజేసింది .టీకా క్షయ వ్యాధి లేదా కుష్టు వ్యాధి సాధారణంగా ఉన్న దేశాలలో, ఆరోగ్యకరమైన శిశువులకు వారు పుట్టిన సమయాన్ని బట్టి వీలైనంత త్వరగా ఒక మోతాదు వారికి వేయాలని సిఫార్సు చేయబడింది అని అన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ శాంతమ్మ, ఏఎన్ఎంలు లలిత, శైలజ, రెడ్డెమ్మా, కనకమ్మ ,నౌజియ, ఎంఎల్ హెచ్ పి,గౌసియా, అశ్విని, రోహి, పవన్, కుమార్ ఆశాలు లక్ష్మి దేవి, మునిరత్నం, అమరావతి, మబ్జాన్, సబిహా బాను తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి మనాలీ స్మృతులు పుస్తకాలు వితరణ

## - గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని గొల్లపల్లి సర్కిల్ నందు గల ప్రధాన శాఖ గ్రంథాలయం నందు వేసవి శిక్షణ శిబిరం ఉల్లాసంగా ఉత్సాహంగా సాగుతోంది. ఇందులో భాగంగా గురువారం ప్రముఖ రచయిత్రి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు మోహనవల్లి రచించిన మనాలీ స్మృతులు (టీచర్స్ మెమోరీస్) పుస్తకాన్ని ప్రముఖ రచయిత టిఎస్ఏ కృష్ణమూర్తి,మదనపల్లి టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు,విశ్రాంత ఉపాధ్యాయులు రెడ్డప్పల చేతుల మీదుగా ఆమె అందజేశారు. ఈ సందర్భంగా మోహనవల్లి మాట్లాడుతూ గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంతకుమారి ఎంతో విజయవంతంగా వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తోందని కితాబునిచ్చారు. అనంతరం గ్రంథాలయ అధికారిణి ఆర్.సంతకుమారిని మాట్లాడుతూ వేసవి సెలవులను విద్యార్థులు వృధా చేసుకోకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసిందన్నారు.మోహనవల్లి రచించిన మనాలీ స్మృతులు అద్భుత కావ్యమని అభివర్ణించారు.దాతల సహకారంతో గ్రంథాల యాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

# ఘనంగా మొలకల పౌర్ణమి వేడుకలు



సింహాద్రిపురం. మేజర్ న్యూస్: పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రిపురం మండలం గురిజాల శ్రీ అవధూత అప్పాస్వామి, కొల్హాపురి శ్రీ లక్ష్మీ దేవి అమ్మవారి ఆలయంలో గురువారం మొలకల పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకం, అర్చనలు, పూజలు నిర్వహించారు. అనంతరం పారాయణం భగవత్ గీత, భాగవత పఠనం గావించారు. ఈ కార్యక్రమంలో ఆదిశంకరాచార్యా సమాజం ప్రెసిడెంట్ అలవపాటి నారాయణ రెడ్డి, జయచంద్రారెడ్డి, పేరం పెద్ద నాగిరెడ్డి, మల్లేశ్వర రెడ్డి, ఆలయ కమిటీ ప్రెసిడెంట్ అన్నవరం విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కౌంటింగ్ రోజున అల్లర్లు సృష్టిస్తే చర్యలు

## రాయచోటి డీఎస్పీ పి.రామచంద్రరావు



రామాపురం మేజర్ న్యూస్: ఎన్నికల కౌంటింగ్ రోజున గ్రామాలలో అలజడిలు, అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని రాయచోటి డీఎస్పీ. పి రామచంద్రరావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో గురువారం మండలానికి సంబంధించిన పలువురు నాయకులతో. ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా గ్రామాలలో అనుమానం వచ్చిన ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించామని అన్నారు. ఎన్నికల ఫలితాలు రోజున గ్రామాల్లో గలాటా లాంటివి చేసుకోవడం మంచిది కాదని ఆయన అన్నారు. ర్యాలీలు. సభలు. సమావేశాలు సంబరాలు. తపానులు. కాల్చడం వంటివి చేయకూడదని. జూన్ 6 తేదీ వరకు ఎన్నికల కోడ్ ఉంటుందని ప్రతి ఒక్కరూ దీన్ని దృష్టిలో పెట్టుకొని పోలీసు వారికి సహకరించాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ 4వ తేదీన ప్రజలు కౌంటింగ్ కేంద్రం వద్ద ఉండకుండా ఇంటి వద్దనే ప్రశాంతంగా టీవీలలో చూసుకోవచ్చునని ఆయన అన్నారు .ఎన్నికల ఫలితాలు రోజున 144 సెక్షన్ అమల్ లో ఉంటుందని నలుగురు మించి ఒకచోట ఉండకూడదని ఆయన అన్నారు. ఎలాంటి ఘర్షణలు చేసిన మీ పిల్లల భవిష్యత్తు నాశనమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి సిఐ గంగనాథ్ బాబు. ఎస్సై వి. ఎల్. ప్రసాద్ రెడ్డి. ఏ ఎస్ ఐ శ్రీనివాస్ శర్మ. ఎస్బి కానిస్టేబుల్ రమేష్. పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగరిగుట్టలో కార్డన్ సెర్చ్



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పట్టణ పరిధిలోని నగరి గుట్టలో పులివెందుల పట్టణ ఎస్ఐ అరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. గురువారం ఉదయం కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నగిరిగుట్టలో అనుమానం ఉన్న ఇళ్లల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జరగబోయే ఎలక్షన్ కౌంటింగ్ సందర్భంగా ఎవరు కూడా అవాంఛనీయ సంఘటనలకు వెళ్లకుండా ప్రశాంతంగా ఉండాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా పోలీస్ ఆదేశాలను పాటించకుండా గొడవలు గాని ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు గ్రామ బహిష్కరణ చేయడం జరుగుతుందని ఎస్ఐ పేర్కొన్నారు. కావున ప్రతి ఒక్కరు పోలీస్ లకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బెట్టింగ్‌కు దూరంగా ఉండండి



తొండూరు. మేజర్ న్యూస్: ఇటీవల సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా బెట్టింగ్ భూతం చాలా దుమారం లేపుతుందని ఎన్నికల లో గెలుపు ఓటములు సహజమేనని డిస్టిక్ విజిలెన్స్ మానిట రింగ్ కమిటీ మెంబర్ పైడిపల్లి కిషోర్ తెలియ జేశారు. మన సంపాదనను ఆస్తులను బెట్టింగ్ పెట్టి రోడ్డుపాలు కావద్దని ఏ పార్టీకి అభిమానం ఉంటే ఆ పార్టీకి ఓటు వేసు కోవచ్చు అని కానీ బెట్టింగ్ లాంటిది కట్టవద్దని జీవితాలు సర్వ నాశనం అవు తాయని తెలిపారు. ఒక్కొక్కసారి ఆస్తులను పోగొట్టుకొని ఇంటి పెద్ద దిక్కులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు బోలెడన్ని ఉన్నాయని అన్నారు. బెట్టింగ్ కట్టే వారిని పోలీస్ శాఖ గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని పైడిపల్లి కిషోర్ తెలియజేశారు.

# రైతులకు సరిపడా విత్తనాలు పంపిణీ చేయాలి



రామాపురం మేజర్ న్యూస్ : ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో అర్హులైన రైతులం దరికీ సరిపడే విధంగా వేరుశనగ విత్తనకాయలు పంపిణీ చేయాలని అన్న మయ్య జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు వంగిమల్ల రంగారెడ్డి అన్నారు. మండల కేంద్రం రామాపురంలో గురువారం ఆయన రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో వర్షాలు ఆశాజనకంగా పడుతుండడంతో రైతులు వేరు శనగ విత్తన కాయలు సాగు చేయడానికి ఎక్కువ మొగ్గూ చూపుతున్నారని. అర్హులైన రైతుల అందరికీ విత్తనాలను మంజూరు చేసి పంపిణీ చేయాలని ఆయన కోరారు.

# అన్నదానం అన్ని దానాల కన్నా గొప్పది : సర్పంచ్, ఎంపీటీసీ




చిట్వేలిమేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మే నెలలో ప్రారంభమయ్యే పెంచల నరసింహ స్వామి తిరుణాల మహెూత్సవాలు కు కడప జిల్లా నుండి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొంటారు గత 15 సంవత్సరాల నుండి చిట్వేలి మండలం రాజ్ గుంట క్రాస్ రోడ్డు వద్ద వెలసిన ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో వేల మంది భక్తులకు అన్నదానం చేయడం జరుగుతూ వస్తుంది డబ్బు సంపాదించడం తిరిగి అది పేదవారికి మాత్రమే ఖర్చు పెట్టడం అలాంటివారుసమాజంలో అరుదుగా ఉంటారు అలాంటి కోవకు చెందిన సర్పంచ్ నరసింహ ఎంపీటీసీ నాగార్జున వీరు నేడు అనగా బేస్తవారం ఉదయం అల్పాహార విందుతో ప్రారంభమైన ఈ కార్యక్రమం మధ్యాహ్నం 11 గంటల నుండి మూడు గంటల వరకు పెంచలకోన నుండి వచ్చే భక్తులకు దాదాపు 5000 మంది భక్తులకు భోజన వసతి కల్పించడం జరిగింది పదిమంది ఆకలి తీరిస్తే చాలా సంతోషం కలిగేదని దైవ దర్శనం కోసం వెళ్ళిన భక్తులకు భోజన వసతి కల్పిస్తే అంతకుమించి ఆనందం మరొ కటి ఉండదని తెలియజేశారు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కూడా పూర్తిగా సహకరిస్తారని అందువల్లే కార్య క్రమం ఇంతటి గొప్పగా జరుగుతుందని తెలియజేయడం జరిగింది స్వామి భక్తులతో పాటు మండలంలోని ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మైలపల్లి పంచాయతీలో ఉన్న సాయిబాబా గుడి దగ్గర ట్రాక్టరు బైకు ఢీకొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది అందులో బైక్ లో ప్రయాణిస్తున్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది వెంటనే ట్రాక్టర్ డ్రైవర్ చిట్వేలు పోలీస్ స్టేషన్కు వెళ్లి స్టేషన్లో లొంగిపోవడం జరిగింది విషయం తెలుసుకున్న గ్రామస్తులు శోకసముద్రంలో మునిగిపోయారు పోస్టుమార్టం నిమిత్తం బాడీని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చిట్వేల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు

# వైయస్ రాజారెడ్డి 26వ వర్ధంతి



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ దివంగత వైయస్ రాజారెడ్డి 26 వ వర్ధంతిని ఘనంగా వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రామిరెడ్డి ధ్వజరెడ్డి వైసీపీ సీనియర్ నేతలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ పేదలకు ఎన్నో సేవలు చేసి అత్యంత ప్రజాదరణ కలిగిన ఏకైక నాయకులు వైయస్ రాజారెడ్డి అని వారు కొనియాడారు. ముఖ్యంగా పేదల సేవలో రాజారెడ్డి పాత్ర గొప్ప దని వారు కొనియాడారు. గురువారం ఉదయం వైఎస్సా ర్సీపీ కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులర్పించిన ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. ఈ కార్య క్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజా రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హేమనవర్మ, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్,ముజీబ్,జిల్లా కోఆప్షన్ సభ్యులు వైస్ అన్వర్ భాష, ఏపీటీడీసీ డైరెక్టర్ మందల నాగేంద్ర, సర్పంచ్ శివయ్య ఉపసర్పంచ్ శివ సాయి, ఆర్యవైశ్య సం ఘం అధ్యక్షుడు గునిశెట్టి రమేష్, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, ఎంపీటీసీ లత,ఎక్స్ జడ్పీటీసీ రాజేశ్వరమ్మ,కొరెడ్డి సిద్దయ్య,వైస్ కరీముల్లా, మస్తాన్ బాషా, నాగరాజా, మరియు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పేదల హక్కు, భిక్ష కాదు




ఉపాధి హామీ పథకం పేదల హక్కు కానీ భిక్ష కాదు అని ఉపాధ్యాయుని రక్షించుకుంటామని అఖిలభారత ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. గురువారం పార్సలీహిల్స్ లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు అధ్యక్ష తన జరిగాయి. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా వెంకట్ మాట్లాడుతూ దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని ఉపాధి హామీ పథకాన్ని ప్రమాదంలో పడి వేశాయని మళ్లీ ఎన్డీఏ వస్తే పేదలకు ఉన్న పథకాలు నిర్వీర్యం అవుతాయని అన్నారు. వ్యవసాయ కూలీలు సాధించుకున్న పథకాలు రక్షించుకోవాలని అందుకోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లా డుతూ రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రజలను విస్మరించి మోసం చేస్తున్నాయని సమావేశంలో అఖిలభారత సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ పి.శ్రీనివాసులు, కే.రవి, కేవి.నారాయణ, ఆంజనేయులు, నాగేశ్వరరావు కళ్యాణ్, పుల్లయ్య, సింహాచలం, ఓబులరాజు పాల్గొన్నారు.

# అంబకపల్లి గ్రామంలో నాకాబంది



లింగాల మేజర్ న్యూస్: కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అంబకపల్లి గ్రామం నందు లింగాల ఎస్సై కృష్ణ య్య పోలీసు సిబ్బంది గురు వారం ఉదయం నాకాబంది నిర్వహించారు. ఈ సందర్భం గా ఎస్ఐ కృష్ణయ్య మాట్లా డుతూ జరగబోయే ఎలక్షన్ కౌంటింగ్ సందర్భంగా ఎవరు కూడా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడ కుండా ప్రశాంతంగా ఉండాలని ఎస్సై సూచించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమా లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ పేర్కొన్నారు. పోలీస్ ఆదేశాలను పాటించకుండా గొడవలుకు అల్లర్లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు గ్రామ బహిష్కరణ చేయడం జరుగుతుందని ఎస్ఐ కృష్ణయ్య పేర్కొన్నారు. కావున ప్రతి ఒక్కరు పోలీస్లకు సహకరిం చాలని ఎస్ఐ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఆలయ అభివృద్ధికి రూ.10 వేలు అందజేత



సిద్దవటం,మేజర్ న్యూస్ మండల కేంద్రమైన సిద్ధవటం పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధి కొరకు వెలుగు పల్లి గ్రామ నివాసి కీర్తి శేషులు దూళ్ల వెంకట సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు దూళ్ళ వెంకట శివప్రసాద్ రెడ్డి (ఉపాధ్యాయుడు) ఆలయ ధర్మకర్త అతికారి సుబ్బరాయుడు కు రూ.10 వేల రూపాయలు అందించారు. అనంతరం పౌర్ణమి సందర్భంగా శ్రీ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతనమైన శ్రీ బాల బ్రహ్మేశ్వర ఆలయంలో అయ్యప్ప ఆలయ నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరూ సహకరించాలని శ్రీశైల దక్షిణముఖ ద్వారంగా పేరుగాంచిన సిద్ధవటం ఎంతో ప్రసిద్ధిగాంచిన గ్రామ మని ప్రతి ఒక్కరూ ఆలయ అభివృద్ధి కొరకు తోడ్పడాలన్నారు. ఈ కార్య క్రమంలో ప్రసాద్ రెడ్డి, ఆయన స్నేహితుడు ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

# పెద్దలకు బిసీజీ టీకా



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ క్షయ వ్యాధి నివారణ కోసం అనగా టీబీ వ్యాధి నివారణ కోసం ప్రభుత్వం వారు ఉచితంగా టీకాను ప్రవేశ పెట్టినారు. గత గురువారం ప్రవేశ పెట్టిన ఈ టీకా ముందుగా 60 సంవత్సరాల పై బడిన వారు, షుగర్ వ్యాధి గ్రస్థులు, గత ఐదు సంవత్సరాలలో టీ బి మం దులు వాడిన వారు,మందులు వాడిన వారి కుటుంబ సభ్యులు స్మోకింగ్ అలవాటు ఉన్నవారు ఈ టీకా ను తప్పక వేయుంచు కోవాలి. ఈ టీకాను అన్ని సచివాలయా లలో ప్రతి గురువారం ఉచితంగా వేయడం జరిగింది. కామనూరు పి హెచ్ సీ పరిధిలో ని అన్ని సచివాలయంలలో టీకా ను ఆరోగ్య సిబ్బంది వేశారు. ఈ టికాను అర్హులైన అందరు ఆరోగ్య సిబ్బందికి సహకరిం చి టీకాను వేసుకోని కార్యక్రమం విజయవంతం చేయాలి అని వైద్యాధికా రులు డా హనీఫ్ బాబా డా శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ బి ఏ వర ప్రసాద్ టీ బి సూపర్ వైజర్ ఉసేన్ బాషా (మున్నా) పాల్గొని పెద్దలకు టీకా అవసరం గురించి వివరించారు. ఏయన్ ఎంలు అరుణ దీప్తి గాయత్రి ఉమారాణి సీ హెచ్ ఓలు నీనా రేచల్ నరసింహ గంగ తులసి శిరీష, ఆశ కార్యకర్తలు కరుణ మణి జ్యోతి పోలమ్మ మేరీ విజయ అనురాధ ఇస్లాం ఖాజాబీ పుష్పలత రహమాత్తున్నిసా పాల్గొన్నారు.

# చిటుక వ్యాధి నివారణకు టీకాలు



రామాపురం మేజర్ న్యూస్:– గొర్రెలకు మేకలకు చిటుక వ్యాధి సోకుం డా నివారించడం కోసం టీకాలు తప్పని సరిగా వేయించా లని అన్నమయ్య జిల్లా పశువర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్ళై తెలిపారు మండలంలో గురువా రం గోపగుడిపల్లి నీలకంతరావుపేట బిరాచపల్లి గ్రామాలలో జరుగుతున్న వ్యాక్సిన్ ప్రోగ్రాంను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 53 వేల గొర్రెలు మేకలు ఉన్నాయని మొదటి విడతగా 20వేల గొర్రెలకు వ్యాక్సిన్ వచ్చిందని వివరించారు వీటికి చిటుక వ్యాధి సోకుండా ఉండడానికి మొదటి విడతగా గతంలో ఈ వ్యాధి వ్యాపిం చిన గ్రామాలలో వ్యాక్సిన్ ప్రోగ్రాం ప్రారంభించినట్లు తెలిపారు తదుపరి రెండవ విడతలో మిగిలిన గ్రామాలలోని గొర్రెలకు టీకాలు వేయడం జరుగు తుంది అన్నారు. గొర్రెల పెంపకందారులు తప్పక టీకాలు వేయించు కోవా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి పశుసంవర్ధక శాఖ ఉప సంచా లకులు డాక్టర్ మాలకొండయ్య మండల పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి పశుసంవర్ధక శాఖ సహాయకులు రేవతి రాజకుమారి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ కోదండ రామస్వామి పౌర్ణమి కళ్యాణం

## అధిక సంఖ్యలో కళ్యాణానికి హాజరైన భక్తులు




ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ : రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో గురువారం పౌర్ణమి సందర్భంగా టీటీడీ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు వైభవంగా సీతారామ కళ్యాణం నిర్వహించారు. ముందుగా టిడిపి పర్యవేక్షకులు స్వామివారి కళ్యాణోత్సవానికి కావలసిన పూజా సామాగ్రిని పట్టు వస్త్రాలను తీసుకొని భాజా భజంత్రీలతో ఆలయ ప్రదక్షిణ గావిస్తూ వేదిక పైకి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పర్యవేక్షకులు ఆలయాన్ని అరటి పిలకలతో మామిడి తోరణాలతో వివిధ రకాల పుష్పాలతో అద్భుతంగా అలంకరించడం జరిగింది. ఆలయ అర్చకులు శ్రీ సీత రామ ఉత్సవమూర్తులను నూతన వస్త్రాలతో, పలు రకాల ఆభరణాలతో ,పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి ఆలయ నైరుతి భాగంలో ఉన్న పల్లకిపై ఆసీనులను గావించారు. ముందుగా పాంచరాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సాంప్రదాయ పద్ధతిలో విశ్వక్సేనుని ఆరాధనతో ప్రారంభించి స్వస్తి పుణ్యా వాచనం, మహాగణపతి పూజ, స్వామివారికి నూతన యజ్ఞోపవీతధారణ, మధుపర్కము, రక్షాబంధనము, జీలకర్ర బెల్లం లగ్న ముహూర్తం, స్వామి అమ్మవార్ల యొక్క వంశవృక్ష ప్రకరణము, కన్యాదానము, మహా కలశపూజ, మాంగళ్య పూజ తదితర కార్యక్రమాలు వేదమంత్రోచ్చారణతో పురుష సూక్త ,లక్ష్మీ సూక్త ,విష్ణు సూక్త మహాసంకల్ప విధులతో సీతారామ పౌర్ణమి కల్యాణాన్ని కనులారా తిలకించుటకు ఆలయానికి వచ్చిన భక్తుల సమక్షంలో నిర్వహించి కళ్యాణ ఘడియలు సమీపిస్తుండడంతో కోదండ రామస్వామి పవిత్రమైన కరస్పర్శతో అర్చకులు లోకమాత సీతాదేవి మెడలో భక్తిశ్రద్ధలతో మాంగళ్య ధారణ గావించడం జరిగింది. వేసవి సెలవులు కావడం చేత స్వామివారి పౌర్ణమి కళ్యాణాన్ని తిలకించేందుకు పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారి పౌర్ణమి కళ్యాణంలో పాల్గొని పూజా కార్యక్రమాలను తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆనంద పులకితులయ్యారు. ఈ సందర్భంగా ఆలయమంతా రామనామ కీర్తనలతో మార్మోగింది.

# తాళ్లపాకలో వైభవంగా శ్రీవారి కల్యాణం

మొదటిపేజీ తరువాయి





తిరుపతికి చెందిన శ్రీ శ్రీనివాస్ బృందం హరికథ గానం చేయనున్నారు. రాజంపేట-కడప హైవేలో ఉన్న 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద శనివారం సాయంత్రం 6.30 గంటలకు శ్రీవారి ఊంజల్‌సేవ వైభవంగా జరుగనుంది. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు శ్రీ నారాయణ స్వామి, శ్రీమతి నాగలక్ష్మీ బృందం అన్నమయ్య కీర్తనలను ఆలపించనున్నారు. రాత్రి 7.30 గంటలకు తిరుపతికి చెందిన శ్రీమతి లక్ష్మీకుమారి బృందం హరికథ కార్యక్రమాలు జరుగనున్నాయి.ఈ కార్యక్రమంలో టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్ట్ సంచాలకులు డా. విభీషణ శర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మాట తప్పని నాయకుడు వైయస్ రాజారెడ్డి

## సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి




పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయం నందు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తండ్రి వైయస్ రాజారెడ్డి 26 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఇన్‌చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు స్వర్గీయ వైయస్ రాజారెడ్డి 26వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైయస్ రాజారెడ్డి ఆశయాలు గుణగణాలు అన్నీ కలుపుకుని ఈరోజు వైయస్ కుటుంబానికి ఓటమి అనేది ఎరగకుండా పులివెందుల పట్టణం కంచుకోటలా మారిందని తెలిపారు. పులివెందుల గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు నీటి కొరత చాలా ఎక్కువగా ఉండేదని వైయస్ రాజారెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా పులివెందుల పట్టణంలో నీటి ఎద్దడిని ఏ విధంగా అరికట్టాలని ఆలోచించి వీధి వీధికి తిరిగి ప్రతి ఒక్క వీధిలో బోర్లు వేయించి నీటి కొరతను అధిగమించేలా చేశారని అన్నారు. మాట ఇస్తే ఆయన నమ్మిన వ్యక్తి కొరకు ఎంత దూరమైనా వెళ్లేవాడని మాట తప్పం మడమ తిప్పమనే మాట వైయస్ కుటుంబానికి అప్పటినుండే మొదలయ్యిందని తెలిపారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డిని రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా అందించిన ఘనత వైయస్ రాజారెడ్డికే దక్కుతుందని తెలిపారు. ఆయన మనకు దూరం కావడం చాలా బాధాకరమైన విషయమని కాకపోతే ఆయన వారసులుగా వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డి నిలిచారని వారి బాటలో మేమంతా ముందుకు వెళతామని ఆయన తెలిపారు.

# కౌంటింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు సిద్ధం

మొదటిపేజీ తరువాయి

మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. గుర్తింపు కార్డులు లేని వ్యక్తులను, అనధికార వ్యక్తులను, ఇతరుల వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంగణాల్లోకి అనుమతికుంచ కుండా పటిష్టమైన పోలీస్ బందోబ స్తును ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. సాధారణ ఎన్నికలు - 2024లో భాగంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లను పక్కాగా చేపడుతు న్నామన్నారు.పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలన్నింటికీ కౌంటింగ్ ను కడప రిమ్స్ సమీపంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ నేషనల్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో మొత్తం 112 సీసీ కెమెరాల నిఘాలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. పార్లమెంటు, ప్రతి అసెంబ్లీ సెగ్మెంటులకు 14 చొప్పున ఈవిఎం టేబుళ్లను అలాగే పోస్టల్ బ్యాలెట్ కు కూడా 14 టేబుళ్లను ఏర్పాటు చేయడమైనదన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామని, ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కౌంటింగ్ కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల వద్ద ప్రత్యేక భద్రతా బలగాలను ఏర్పాటు చేశామని, అన్ని కౌంటింగ్ హాళ్ళల్లో, స్ట్రాంగ్ రూముల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్, ఈవిఎం పోలింగ్ కౌంటింగ్ కోసం అడిషినల్ ఏఆర్‌ఓలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని, కౌంటింగ్ అధికారులకు మొదటి ర్యాండమైజేషన్ ఈనెల 25న నిర్వహించనున్నామని, వారికి శిక్షణాకార్యక్రమాలునిర్వహిస్తామన్నారు. జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాల సన్నద్ధంగా ఉంటూ పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులు పంపిణీ

## జేబీవీఎస్‌ది ప్రిజర్వేర్ సేవ సమితి



కడప సిటి, మేజర్‌న్యూస్ : స్థానిక ప్రకాష్ నగర్ లో నివసిస్తున్న ఒక మహిళ కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగాలేక కనీసం రోజు గడవాలన్నా చాలా ఇబ్బంది పడుతున్నారని జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితికి కాల్ రాగా, సంస్థ స్పందించి వారికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవస్థాపకుడు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ మనం చిన్నప్పటి నుంచి ఈ స్థాయికి రావడానికి ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ ఎంతోమంది సహాయ సహకారాలు అందించి ఉంటారని అలాగే మన సహాయం కోసం ఎందరో ఎదురు చూస్తూ ఉంటారని వారికి మనం వీలైనంత సహాయం మనం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన స్రవంతి రెడ్డి, సాయి రాజు, సతీష్ రెడ్డి, శ్రీనివాసులు, అరుల్దస్, శైలజకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ మరియు సంస్థ సభ్యులైన శ్రీను, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అడుగంటిన తెలుగు గంగ ప్రాజెక్టు నీటిమట్టం



మైదుకూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు మండల పరిధిలోని చల్లబసాయి పల్లె గ్రామ సమీపంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏర్పాటు చేసిన తెలుగు గంగ ప్రాజెక్టు-1 రిజర్వాయర్ లో నీటిమట్టం పూర్తిగా అడుగంటి పోవడంతో పరిసర ప్రాంతాలలో సాగు, త్రాగునీటి ఎండడి నెలకొందని గురువారం స్థానిక రైతులు తెలిపారు. సంబంధిత అధికారులు అధికారులు ఈ ప్రాజెక్టుకు ఎగువ నుండి నీటిని వదలాలని కోరుతున్నారు.

# విద్య ప్రైవేట్ పరం- మద్యం ప్రభుత్వ పరం...!

## ఆదాయం కోసం అరులు చాస్తున్న ప్రభుత్వ విధానాలు







బద్వేలు మేజర్ న్యూస్: అక్షరం అన్నం పెడుతుంది సమకాలికంగా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుంది. ఈఅంశం అధికారులు నేతలు అందరికీ తెలిసిన విషయమే మానవ వనరుల అభివృద్ధిలో భాగంగా విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దడం ద్వారా సామాజిక కుటుంబ వ్యవస్థ ప్రజా పరిపాలన దేశ అభివృద్ధి తదితర అంశాలు ముడిపడి ఉంటాయని విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న అతి చిన్న దేశమైన ఇజ్రాయిల్ వంటి దేశాలు శాస్త్ర సాంకేతిక రంగంలో రక్షణ ఏఐ టెక్నాలజీ ఐటీ రంగంలో అంతరిక్షానికి బాటలు వేస్తుంటే స్వార్థ ప్రయోజనాలు సంకుచిత రాజకీయాలతో అక్షరాన్ని అంగడి సరుకు చేసి ప్రైవేటు కబంధహస్తాలలో పెట్టిన ప్రభుత్వం మద్యం వ్యాపారాన్ని మాత్రం చంక నెక్కించుకుని ప్రజా ఆరోగ్యంతో ఆటలాడుకుంటూ ఖజానా నింపుకుంటుందనేది కటోర సత్యం ఒకప్పటి ప్రభుత్వాలు ఆదేశిక సూత్రాలను అనుసరించారో ఏమోగానీ మద్యాన్ని కేవలం అన్ని సొమ్ము చేసుకునేవారు ప్రస్తుత ప్రభుత్వాలు మటుకు బినామీల ద్వారా మద్యాన్ని తయారు చేపిస్తూ నాసిరకం కిక్కు తో ప్రజల కాలేయాలకు బొక్క పెడుతుందని మద్యం ప్రియులు వాపోతున్న తాగుబోతుగా తలుస్తూ వారి వాదనను పట్టించుకునే నాధుడే కరువయ్యారు. సామాజికంగాఆర్థికంగా శారీరకంగా పతనం అవుతూ మద్యం మహమ్మారి కోరల్లో చిక్కి చావుకు దగ్గరవుతున్న మందు ప్రియులు మాత్రం అంతా తమ తలరాత అనుకుంటూ ప్రభుత్వ ఖజానాకు తమ వంతు ఆర్థిక సహాయాన్ని క్రమం తప్పకుండా అందిస్తున్నారు ప్రభుత్వ పాఠశాల అని గర్వంగా బోర్డులు పెట్టి పాఠశాలలు నిర్మించడానికి బదులు ప్రభుత్వ మద్యం దుకాణం మంటూ పోస్టర్లు వేసి సారా వ్యాపారం చేసే నేతలకు లేని సిగ్గు మాకెందుకు అనుకుంటూ ఎక్సైజ్ శాఖ రాబడి లెక్కించుకుంటూ వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వానికి పంపిస్తూ ఆత్మవంచన చేసుకుని మరి ఉద్యోగాలు చేస్తున్నారు. రాష్ట్రస్థాయి పరీక్షలలో ఉత్తీర్ణులై ఉన్నత విద్యా ప్రమాణాలు కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠాలు చెప్పాలన్న విద్యార్థులు లేక ఈగలు తోలుకుంటుంటే ఆరాకోర వసతులు వసతులతో నిబంధనలకు పూర్తిస్థాయి తిలోదకాలు ఇచ్చి నారాయణ శ్రీచైతన్య వంటి విద్యాసంస్థలు అక్షరాన్ని కార్పొరేట్ అంగళ్లో అమ్మి ప్రచార ఆర్భాటాలతో మార్పుల పోటీలో తమ తమ విద్యార్థులను ముందు వరుసలో నిలిపేందుకు ఆరాటపడుతుండగా మనోవికాసం నైతిక విలువలు దేశభక్తి వంటి ఉన్నత ప్రమాణాల ద్వారా విద్యా బోధన చేసే సర్కారీ బడులు రోజురోజుకు పతనావస్థకు చేరుకుంటున్నాయి దీనికి తోడు బతకలేక బడిపంతులు అనే నానుడి నుండి ఆసియా ఖండంలోనే భారతదేశం అత్యధిక జీతాలు ఇస్తున్న ఆకర్షణల మోజులో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు విద్యకు పట్టం కడుతున్నారని తెలిసి నిమ్మకు నీరెత్తిన విధంగా మిన్నకుండిపోయారు ఇంకా చెప్పాలంటే సదరు ప్రైవేట్ సంస్థల యాజమానులు ఎన్నికలలో గెలిచి చట్టసభలలో నిలచి శాసనాలు చేయడం చూస్తే రానున్న కాలంలో పేదవాడి విద్య పతనావస్థకు చేరి ధనవంతుల పిల్లలకు మాత్రమే అనే పరిస్థితి ఎంతో దూరంలో లేదనిపిస్తుంది విషయాన్ని సైతం అమృతంగా భ్రమింప చేసి అమ్మి సొమ్ము చేసుకోవడం అనే కిటుకు బాగా తెలిసిన ప్రజాస్వామ్య నేతలు దీర్ఘకాలిక శాశ్వత ఫలితాలను ఇచ్చే అక్షర జ్ఞానాన్ని ప్రజలకు దూరం చేసి తాత్కాలిక ఆనందాన్ని ఇచ్చే మద్యాన్ని ప్రోత్సహిస్తూ కాసులు లెక్కించుకోవడమే కాకుండా సదరు డబ్బుతో సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని నిసిగ్గుగా చెప్పడం చూస్తుంటే పాలకులలో మార్పు రావడం అనేది అసాధ్యమైన అంశంగానే కనిపిస్తుంది.

# ఎన్నికల వేళ అల్లర్లకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

## సిఎస్ జవహర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి

## తెలుగుదేశం నాయకులు ఆర్.జే.వెంకటేష్ డిమాండ్



మదనపల్లె,మేజర్ న్యూస్ : జూన్ 4వ తేదీన వెలువడనున్న ఏపీ శాసన సభ ఎన్నికల ఫలితాలల్లో వైకాపాకు ఓటమి తప్పదని మంత్రి పెద్దిరెడ్డికి అర్థమైయిపోయిందని,ప్యాకప్ చెప్పి తన కంపెనీలకు చెందిన మొత్తం వాహా నా లను ఆఫ్రికాకు తరలిస్తున్నాడని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ ఆరోపించారు.గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలపై జరిగిన దాడులను అరికట్టడం విఫలం చెందిన సి.ఎస్ జవహర్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మాచర్ల, తాడిపత్రి, పుంగనూరు ప్రాంతాలలో జరిగిన అల్లర్లపై విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.వైసిపి ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్న సి.ఎస్.జవహర్ రెడ్డి ఎన్నికల సమయంలో జరిగిన ఘటనలను బహిర్గతం చేయకుండా తొక్కిపెట్టడం జరిగిందని ఆరోపించారు. వెబ్ కెమెరాల ద్వారా మానిటరింగ్ చేశామని చెప్పిన సిఎస్ రెండు రోజుల తరువాత కూడా అల్లర్లుకు సంబంధించిన విడియోలు బహిరంగం చేయక పోవడాన్ని తప్పు పట్టారు. ఎన్నికలు జరిగిన రోజు పుంగనూరు నియోజక వర్గంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు ఏజెంట్లను కిడ్నాప్ చేయడం,పోలింగ్ బూతులలో ఏజెంట్లను భయభ్రాంతులను గురిచేయడం జరిగిందని ఆరోపించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి చెందిన పిఎల్ఆర్ కంపెనీ వాహనాలు అన్ని ఆఫ్రికాకు తరలించడం చిన్న,చిన్న కాంట్రాక్టర్లకు మంచి రోజులు వచ్చాయని అన్నారు.జిల్లాలో పెద్దిరెడ్డి చేసిన అరాచకాలు అన్ని,ఇన్ని కావు అన్నారు.గనులు,ఇసుక,మద్యం ఇలా అన్నింటా దోపిడీ చేసి ఎన్నికలలో భారీగా డబ్బు ఖర్చు పెట్టారని విమర్శలు గుప్పించారు. డబ్బుతో ఎన్నికలు చేయడం పెద్దిరెడ్డి అలవాటు చేశాడాని, ప్రజలు దీనిని తిప్పికొట్టి ప్రజాస్వామ్యయుతంగా ఓటు వేశారని అన్నారు.

# ఓటుకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వ వ్యవస్థలు విఫలం

## మాచర్ల ఘటనే ఇందుకు నిదర్శనం ...పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట, మేజర్ న్యూస్ ఓటుకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వ వ్యవస్థలు విఫలమయ్యాయి అని, మాచర్ల ఘటనే అందుకు నిదర్శనం అని బిజెపి నాయకులు పోతుగుంట రమేష్ నాయుడు తెలియజేశారు. గురువారం బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల నిర్వహించడంలో కొన్నిచోట్ల ఉన్నత అధికారులే ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేయడం వల్ల మొత్తం వ్యవస్థకే సిగ్గుచేటు తలవంచుకునే విధంగా వచ్చిందని వారన్నారు. మాచర్లలో 13వ తేదీ పోలింగ్ బూత్‌లో ఏబీఎంలో స్వయంగా ఎమ్మెల్యే పగల గొట్టిన ఆ వీడియో బయటకు రావడానికి పది రోజులు పట్టిందని, దీన్ని బట్టి చూస్తే అక్కడ పనిచేస్తున్న పిఓ ఇతర సిబ్బంది స్థానిక పోలీసులు అందరూ మూకుమ్మడిగా కుమ్మక్కై ఎన్నికల వ్యవస్థకే మచ్చ వచ్చే విధంగా వ్యవహరించారనీ, ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరక్కుండా ఉండాలంటే అందరి పైన సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. 15 మంది ఆర్ఓలు మేము ఎన్నికలు కౌంటింగ్లో పాల్గొన డానికి మాకు అధికార పార్టీ నుంచి బెదిరింపులు వస్తున్నాయని, మాకు సెలవులు ఇప్పించండి అని ఎన్నికల సంఘానికి విజ్ఞాపన పత్రాలు సమర్పించారంటే రాష్ట్రంలో ఎంతగా దౌర్జన్య కాండ నడుస్తుందో అర్థమవుతుందని, కేంద్ర అధికారులు కేంద్ర బలగాలతో అయినా కౌంటింగ్ సాఫీగా జరిగేటట్టు శాంతి భద్రతలకు ఉండేటట్టు చూడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆది నారాయణ, బిజెపి ఎస్సీ మార్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్ ,బిజెపి పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి సూర్య చంద్ర, బిజెపి మండల ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్ రాజు, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి కల్యాణం




వీరబల్లి, మేజర్ న్యూస్ మండలంలోని ఈడీగ పల్లె నందు శ్రీ లక్ష్మీనర సింహస్వామి వారి ఆలయంలో మొలకల పౌర్ణమి సందర్భంగా లక్ష్మీ నరసింహ స్వామి వారికి కళ్యాణం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు సుగువాసి ప్రసాద్ బాబు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు అనంతరం ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలవాలతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి మండల టిడిపి అధ్యక్షుడు భానుగోపాల్ రాజు టిడిపి నాయకులు రెడ్డప్పరెడ్డి, చిన్నపరెడ్డి, రామచంద్ర, రమేష్, భాస్కర్, తిమ్మయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10 నుండి 20వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తాం

## రాజంపేట టిడిపి అసెంబ్లీ అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యం



వీరబల్లి, మేజర్ న్యూస్ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 10 వేల నుండి 20వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తామని రాజంపేట టిడిపి అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం తెలిపారు గురువారం ఆయన మండల కేంద్రంలోని హరిహరాదుల దేవస్థానం నందు లక్ష్మీనరసింహస్వామి శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఆయన హాజరై పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం స్థానిక మండల టిడిపి నాయకులు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి నివాసంలో ఆయన నాయకులతో కార్యకర్తలతో మాట్లాడారు అనంతరం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ జరిగిన ఎన్నికల్లో ప్రజలు టిడిపికే ఓట్లు వేశారన్నారు వీరబల్లి మండల ప్రజలు టిడిపి పార్టీకి ముగ్గు చూపుతూ ఓట్లు వేశారని తెలిపారు 10వేల నుండి 20వేల లోపు ఓట్లు మెజారిటీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తారు చంద్రబాబు నాయుడు కచ్చితంగా ముఖ్యమంత్రి అవుతాడని చెప్పారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే వీరబల్లి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు ముఖ్యంగా గ్రామాలలో నీటి సమస్య లేకుండా చేస్తానని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు భాను గోపాల్ రాజు టిడిపి నాయకులు రెడ్డేప్ప రెడ్డి రమేష్ బాబు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

### జవివే కార్యవర్గ సభ్యులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : విద్యార్థులు వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వాటి ద్వారా విద్యార్థులు శాస్త్రవేత్తలుగా రాణించేందుకు దోహదపడతాయని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ తెలిపారు. గురువారం పోరుమామిళ్ల లోని గ్రంథాలయంలో లైబ్రేరియన్ అఫ్రిది, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథంపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో దాదాపీర్ మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరాలు వినోదంతో పాటు విజ్ఞానాన్ని కూడా అందిస్తాయ న్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో చెస్, క్యారం బోర్డు, డ్రాయింగ్ వంటి వాటితో పాటు పలు వినోదాత్మక, విజ్ఞాన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పుస్తకపఠనంలో భాగంగా కథలు, దిన, వారపత్రికలు, మహానుభావుల జీవితచరిత్రలు విద్యార్థులచే చదివిస్తున్నామన్నారు. విద్యార్థులు మంచి చేతిరాత అలవర్చుకునేలా శిక్షణ ఇస్తున్నామన్నారు. శాస్త్రీయ దృక్పథం అలవర్చుకునేలా విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నామన్నారు.భవిష్యత్తులో విద్యార్థులు శాస్త్రవేత్తలుగా రాణించేందుకు వేసవి విజ్ఞాన శిబిరాలు దోహదపడతాయన్నారు. వీధులలో తిరిగి సమయం వృథా చేసుకుంటున్న విద్యార్థులను గ్రంథాలయానికి రప్పించి వారిని విజ్ఞాన మంత్రులను చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాల య పాఠకులు రంగనాయకులు, మహబూబ్ బాషా,ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన రవణప్ప



మదనపల్లె, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతి శ్రీవారి దర్శనానికి వెళ్లిన రవణప్ప (57) సంవత్సరాలు అనే వ్యక్తి ఈ నెల 4వ తేది నుండి కనుబడకుండా తప్పిపోవడం జరిగిందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.మే నెల 4వ తేదిన తిరుపతికి వెళ్లిన రవణప్ప,దైవ దర్శనానికి వెళ్ళి గుండు చేయించుకొన్నాడని తెలిపారు.ఇతను పసుపు కలర్ నల్ల చుక్కలు కలిగి వున్న షర్ట్,ఎర్ర టవల్,బ్లాక్ కలర్ పంచ ధరించి ఉన్నాడన్నారు.మనిషి చామన్ఛాయ రంగు కలిగి ఉంటాడని పేర్కొన్నారు.రవణప్ప తప్పిపోయిన విషయంపైన తిరుపతిలో స్థానిక పోలీస్ స్టేషనులోను పిర్యాదు చేయడం జరిగిందని, ఇతని వివరాలు తెలిసిన వారు కర్ణాటక రాష్ట్రం, శ్రీనివాసపురం తాలుకా, రాయల్పాడు మండలం, కొత్తపల్లి గ్రామం, కోలార్ జిల్లాకు తెలపాలని విజ్ఞప్తి చేశారు.దయచేసి ఈ వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు విజయ్ శేఖర్ 7019652574 లేదా శ్రీకాంత్ 8247249022 అనే మొబైల్ నెంబర్లకు వివరాలు తెలపాలని విజ్ఞప్తి చేశారు.

## పెండింగ్ పనులను పూర్తిచేయాలి



కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం మండల పరిషత్ సభ భవనంలో గురువారం నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ల తో ప్రభుత్వ పెండింగ్ పనులను పూర్తిచేయాలని, ప్రభుత్వ అన్ని శాఖలు సమన్వయంతో ముందుకెళ్లి పెండింగ్ వర్క్ లను పూర్తి చేయాలన్నారు. సకాలంలో అందాల్సిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. మండల స్పెషల్ ఆఫీసర్లు ఆయా పరిధిలోని అన్ని శాఖలతో కలిసి సమావేశమై సత్వరం అన్ని శాఖలకు చెందిన పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు యదుభూషణరెడ్డి, రవీంద్ర స్థానిక ఎంపీడీవో జ్యోతి. తాహసిల్దార్ సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

## అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ విజయవంతం చేయండి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె.నాగరాజు



వేంపల్లె, మేజర్‌న్యూస్: అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె.నాగరాజు ఆదేశించారు. గురువారం మండలంలోని అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బందికి తగిన సలహాలు సూచనలు చేశారు. అంతేకాకుండా 18-60 ఏళ్లు పైబడిన వారికి, గత ఐదేళ్ల నుంచి క్షయవ్యాధికి సంబంధించి చికిత్స పొందిన వారికి, వారి కుటుంబ సభ్యులకు, మధుమేహం ఉన్న వారికి, ప్రత్యేకించి మద్యపానం, ధుమపానం సేవించే వారికి అలాగే బిఎంఐ 18కీ తగ్గిన వారికి అవగాహన కల్పిస్తూ బీసీజీ వ్యాక్సిన్ వేయాల్సిందిగా సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని, వైద్యుల సూచనల మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు స్వాతిసాయి, ఖాజాముద్దీన్, కేఎస్వీ ప్రసాద్, సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్ వైజర్లు ఫక్రుద్దీన్, అరుణా దేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ వైయస్ రాజారెడ్డి వర్ధంతి

### మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: ఫ్యాక్షన్ భూతం పడగ విప్పి కరాళ నృత్యం చేస్తున్న ఆ కాలంలోనే ప్రతి ఒక్కరూ విద్యావంతులుగా ఆరోగ్యవంతులుగా ఉండాలన్న సదుద్దేశంతో పులివెందుల పట్టణంలో పలు కాలేజీలను, సొంతంగా ఒక ఆస్పత్రిని నిర్మించి పేద ప్రజల అభ్యున్నతి కొరకు పాటుపడిన విద్యా ప్రదాత ఆరోగ్య ప్రదాత స్వర్గీయ వైయస్ రాజారెడ్డి అని మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప అన్నారు. పులివెందుల పట్టణంలోని స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయం వద్ద దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి తండ్రి వైయస్ రాజారెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా గురువారం ఉదయం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యావంతులుగా ఆరోగ్యవంతులుగా ఉండాలన్న సదుద్దేశంతో పులివెందుల పట్టణంలో పలు కాలేజీలను, సొంతంగా ఒక ఆస్పత్రిని నిర్మించి పేద ప్రజల అభ్యున్నతి కొరకు పాటుపడిన విద్యా ప్రదాత ఆరోగ్య ప్రదాత స్వర్గీయ వైయస్ రాజారెడ్డి అని అన్నారు. ఫ్యాక్షన్ ఊబిలో కూరుకుపోయి కొట్టుమిట్టాడుతున్న పులివెందుల ప్రాంత ప్రజలను ఆ ఊబిలో నుంచి బయటకు తెచ్చేందుకు ఆయన శత విధాల ప్రయత్నాలు చేశాడని పెత్తందారీ వ్యవస్థను ఢీకొని పేద వర్గాలనందరిని అక్కున చేర్చుకొని వారందరికీ అండగా నిలబడ్డాడు అని అన్నారు. ఆ కాలంలోనే ఆయన వైయస్ రాజారెడ్డి డిగ్రీ కాలేజ్, రవీంద్రనాథ్ హై స్కూల్, ఐటిఐ మొదలగు కాలేజీలను నిర్మించి అతి తక్కువ ఖర్చుతో అందరికీ విద్యను అందించాడని తెలిపారు. ఆ విధంగా ఈ ప్రాంత ప్రజలను విద్యావంతులుగా తీర్చిదిద్ది ఫ్యాక్షన్‌ను రూపుమాపిన విద్యాప్రదాత వైయస్ రాజారెడ్డి అని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతంగా ఉండాలని తన కొడుకు అయిన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఎంబిబిఎస్ చదివించి సొంతంగా ఒక 70 పడకల ఆసుపత్రిని నిర్మించి కేవలం ఒక రూపాయికే వైద్యాన్ని అందించిన గొప్ప మనసున్న మనిషి ఆరోగ్య ప్రదాత వైఎస్ రాజారెడ్డి అని అన్నారు. ఆయన పంచాయతీ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో పలుచోట్ల బోర్లు వేశారన్నారు. ఆయన 26వ వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుడు ఏ లోకంలో ఉన్న సంతోషంగా ఉండాలంటూ కోరుకుంటున్నాను అని ఆయన తెలిపారు.

## సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### సిఐ శంకర్ నాయక్



చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్: సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల సిఐ శంకర్ నాయక్ పేర్కొన్నారు. గురువారం నాడు ఆయన మండల పరిధిలోని మామిళ్ళ పల్లె, నాయనోరి పల్లె, బలిజపల్లె గ్రామాలను తన సిబ్బందితో గాలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు ఎక్కడైనా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వారినైనా ఉపేక్షించేలేదని కేసులు కట్టి జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు. ఎక్కడైనా కొత్త వ్యక్తులు కనబడితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నాగరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి



కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: జిల్లాలోని పొద్దుటూరు పట్టణం ఎర్రగుంట్ల బైపాస్ మోడం పల్లి దగ్గర ప్రభుత్వం అనుమతి లేకుండా పేస్ అనే జూనియర్ కళాశాల యాజ మాన్యం తరగతులు నిర్వహిస్తూ, తల్లిదండ్రులను మోసం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని వెంటనే "పేస్" జూనియర్ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకొని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం (పి.యస్.యు) రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏఐయస్‌బి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్‌లు డిమాండ్ చేశారు. ఫేస్ జూనియర్ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం ఇంటర్మీడియట్ జిల్లా అధికారి ఆర్ఐఓ వెంకటసుబ్బయ్య కు వినతి పత్రం అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రభు త్వం అనుమతులు లేకుండా, ప్రభుత్వాన్ని అధికారులను మోసం చేస్తూ, ధనార్జన ధ్యేయంగా పొద్దుటూరు పట్టణంలో పేస్ అనే జూనియర్ కళాశాల యాజమాన్యం తరగతులు నిర్వహిస్తూ అక్రమాలకు పాల్పడుతుందని వారు ఆరోపించా రు ఇందులో ప్రగతిశీల విద్యార్థి సంఘం పి.యస్.యు జిల్లా నాయకులు గోపి, రెవల్యూషనరీ యూత్ ఫ్రంట్ జిల్లా నాయకులు భాస్కర్ పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన సముద్రాలు



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : స్థానిక పట్టణంలోని బాల బాలికల గ్రంథాలయం ఆద్వర్యంలో జరుగుచున్న సమ్మర్ క్యాంపులో గురు వారం 23 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వైమానిక దళ రైటర్ అసిస్టెంట్ ఇంజనీర్ యం . వెంకట కొండయ్య విద్యార్థులతో మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన సముద్రాలని గ్రంథాలయాలవలన విద్యార్థులకు ఎంతో విజ్ఞానం సంపాదించుకోవచన్నారు గ్రంథాలయాలు. విద్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడతామన్నారు విద్యార్థులకు మెదదుకు మేతలాంటి అవగాహన కలిగించే ప్రశ్నలతో ఆకట్టుకున్నారు. విద్యార్థుల చేత దేశభక్తి గీతాలు వారి చేత పాడించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్, ఇబ్రహీం సాహెబ్, రెహ్మాన్ ఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# డీఎస్పీ ప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యులచే వెలుగులో అన్నదానం



మదనపల్లె, మేజర్‌న్యూస్ : పట్టణంలోని అమ్మచెరువు మిట్ట వద్ద గల వెలుగు సంస్థ నందు గురువారం మదనపల్లె డీఎస్పీ ప్రసాద్ రెడ్డి కుమారుడు స్వర్గీయ శివసాయి రాఘవేంద్ర రెడ్డి జ్ఞాపకార్థమై దివ్యాంగులకు మరియు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.మదనపల్లె డీఎస్పీ ప్రసాద్ రెడ్డి మరియు వారి సతీమణి కలసి వెలుగు ప్రత్యేక పాఠశాల మరియు వృద్ధాశ్రమంను సందర్శించారు. సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి మరియు కన్వీనర్ భాగ్యలక్ష్మీ పుష్పగుచ్చాలతో వారిని సాదరంగా ఆహ్వానించారు. వృద్ధులను, పిల్లలను ప్రేమతో పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.వారికి వారి చేతుల మీదుగా ప్రేమ విందుని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వృద్ధులు,దివ్యాంగులకు వెలుగు ఉదయ్ మోహన్ రెడ్డి,భాగ్యలక్ష్మీలు అందిస్తున్న సేవలు అమోఘమని కొనియాడారు.అనంతరం వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి మరియు సిబ్బంది అందరూ కలసి డీఎస్పీ ప్రసాద్ రెడ్డిని మరియు వారి సతీమణిని శాలువాతో సత్కరించి మొమెంటోను అందజేశారు.ఈ అన్నదాన కార్యక్రమంలో మదనపల్లె డీఎస్పీ ప్రసాద్ రెడ్డి వారి సతీమణి,రైటర్ రామ్మూర్తి ,వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ లీనా కుమారి,సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

వేంపల్లె, మేజర్‌న్యూస్: నేడు శుక్రవారం పట్టణ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ జేఈ శివదినేష్ కుమార్ వెల్లడించారు. రాజారెడ్డి నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని శ్రీరామనగర్ ఫీడర్లలో మరమ్మతుల కారణంగా రాజీవ్ నగర్ కాలనీ, ఎన్టీఆర్ సర్కిల్, ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపం, ఏపి గురుకుల పాఠశాల, అగ్నిమాపక కేంద్రం తదితర ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పూలంగళ్ళ నుండి వైయస్సార్ జంక్షన్ వరకు వన్ వే

**బోలెవార్డులో తాత్కాలిక ఆక్రమణలను దుకాణదారులే స్వచ్ఛంగా తొలగించుకోవాలి - మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి**



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలో స్థానిక పూలంగళ్ళ సర్కిల్ నుండి పాత ఆర్టీసీ బస్టాండ్ వైయస్సార్ జంక్షన్ వరకు వన్ వే ను ఈనెల 27 నుండి అమలు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ట్రాఫిక్ సీఐ, ఎస్సై, ఆర్టీసీ డిపో మేనేజర్, వివిధ సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 27 నుండి పూలంగళ్ళ నుండి వైయస్సార్ జంక్షన్ వరకు ఏక మార్గం, వన్ వే ను అమలు చేస్తున్నామని అందుకు వాహనదారులందరూ సహకరించాలన్నారు. 27 నుండి ఈ మార్గంలో ఏ వాహనాలకు అనుమతి లేదన్నారు. ఫుట్‌పాతులపై ఉన్న తాత్కాలిక ఆక్రమనలను యజమానులే తొలగించుకోవాలన్నారు. నిర్దేశించిన ప్రదేశాలలోనే వాహనాల పార్కింగ్ చేసుకోవాలన్నారు. వ్యాపారులు ఏదేని వాణిజ్య సరుకు రవాణాను రాత్రి పది గంటల నుండి ఉదయం ఆరు గంటల్లోగా అన్లోడింగ్ చేసుకోవాలన్నారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్, ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.

# మిట్స్‌లో అట్టహాసంగా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం

**ప్రతిభ కనబరిచిన వారికి నగదు ప్రోత్సాహకాలు**



కురబలకోట, మేజర్‌న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు గురువారం అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు.ఎన్.పీ.టి.ఈ.ఎల్ ఆన్లైన్ పరీక్షల నందు ప్రతిభ కనపరిచిన అధ్యాపకులకు, విద్యార్థులకు నగదు బహుమతులు అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలోని ఎంతోమంది అధ్యాపకులు మరియు విద్యార్థులు ఆన్లైన్ పరీక్షలలో రాణిస్తున్నారని, మరింత ప్రోత్సాహం కొరకై ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.ఎన్.పీ.టి.ఈ.ఎల్ ఆన్లైన్ పరీక్షల నందు 395 మంది టాపర్లుగా నిలిచిన అధ్యాపకులు మరియు విద్యార్థులకు రూ.3,94,000 అందజేసినట్లు ఆయన అన్నారు.తమ కళాశాలలోని అధ్యాపకులకు, విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించిన కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరికి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్లకు కృతతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,అడ్వైసర్ (ఆర్ అండ్ డి) డాక్టర్ తులసీ రామ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మాసపౌర్ణమి వేళ శ్రీసత్యనారాయణ స్వామి ఆలయంలో సామూహిక వ్రతములు

**పెద్దఎత్తున పాల్గొన్న భక్తాదులు, ప్రజలు**



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లి మండలం,పొన్నూటి పాలెం గ్రామ పంచాయతీ,బెంగుళూరు రోడ్డు చిప్పిలి నందు వెలసిన శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో మాస పౌర్ణమిని పురస్కరించుకొని సామూహిక వ్రతములు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.గురువారం వైశాఖ పౌర్ణమి సందర్భంగా ఉదయం 9 గంటల నుండి మదనపల్లె మండలం చిప్పిలి గ్రామము చిట్టి అన్నవరంలో వెలసిన శ్రీత్రిమూర్త్యాత్మక అనంత లక్ష్మీ సమేత శ్రీసత్య నారాయణ స్వామి దేవాలయము నందు మాస పౌర్ణమి సామూహిక వ్రతములు కొనసాగాయి.వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజు స్వామి వారి వ్రతములు నిర్వహించినచో జీవితంలో ఏర్పడిన ఏవైనా అవాంతరములు స్వామి వారి కృపా కరుణ కటాక్ష వీక్షణాలతో అన్నీ సంపూర్ణంగా తొలిగిపోయి సుఖ సంతోషాలతో ప్రజలు ఉంటారని, అందువలన సామూహిక వ్రతములను ఆలయంలో నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త మునిగోటి శ్రీనివాస శర్మ తెలిపారు..ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ముని గోటి శ్రీనివాస శర్మ మాట్లాడుతూ స్వామి వారి వ్రతములు చేసిన గానీ,లేక ఎవరైనా వ్రతం చేయుచున్న వారికి మంచి ఫలితాలు కలుగుతాయని తెలిపారు. వ్రతానంతరము భక్తాదులందరికి అన్న ప్రసాద వితరణ జరిగిందని వివరించారు. అన్నదాన కార్యక్రమానికి విరాళం ఇచ్చి సహకరించిన విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు చెంచు రాజు కంద్రిగ హస్తి జయరామ రాజు మరియు ఎగవకోట శ్రీనివాస మూర్తిలకు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి వైద్యం రామకృష్ణ శర్మ ధన్యవాదాలు తెలిపారు.ప్రతి నెలా పౌర్ణమి రోజు నిర్వహించే కార్యక్రమంలో భక్తాదులు ఎవరైనా సరే రూ.1400 ఆలయ అర్చకులు వద్ద పౌర్ణమికి 2 రోజుల ముందుగా చెల్లించి పాల్గొన వచ్చునని ఆలయ ధర్మకర్త మునిగోటి శ్రీనివాస శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి వైద్యం రామకృష్ణ శర్మ,ధర్మకర్తల మండలి సభ్యులు ధర్మకర్తలు మునిగోటి శ్రీనివాస శర్మ,మునిగోటి ఉమాలక్ష్మీ శర్మ, అక్షింతల కుమారస్వామి,ఆలయ కోశాధికారి విరూపాక్షం దివాకర్,భక్తాదులు సిబ్యాల నాగరాజ,సిబ్యాల లక్ష్మీ నాగరాజ,చి.సిబ్యాల ఆరాధ్య,ఎగువకోట శ్రీవాణీ, ఎగువకోట పవన్ చైతన్య, ఆలూరు సుజాత శేఖర్, వీ.కే.బిందు కణ్ణన్,ఆలయ నిర్మాణ మేస్త్రీ మల్ రెడ్డి దంపతులు,భక్తాదులు పాల్గొన్నారు.


# సిసిఎస్ జవహర్ రెడ్డి రాజీనామా చేయాలి

**టిడిపి బిసి రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్**



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: 13వ తేదీ జరిగిన సర్వత్రిక ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా దాడులు. దౌర్జన్యాలు. జరుగుతున్నాయని పేర్కొన్నారు. కారణంగా చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డిని రాజీనామా చేయాలని టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకరవేణుగోపాల్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అల్లర్లు జరగడం, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన వైసిపి ఎమ్మెల్యే లే దౌర్జన్యాలు చేసి కార్యకర్తను రెచ్చ గొట్టి దాడులు చేయించడం ఏకంగా ఎలక్షన్ బూతులులోకి పోయి ఈవిఎంలను ధ్వంసం చేసిన నాయకులు ఉన్నారన్నారు. ఇలాంటివారిని ఎలక్షన్లలో జీవితంలో పోటీ చేయకుండా అనర్హత వేటు వేసి చర్యలు తీసుకోవాలన్నారు . తాడిపత్రి, తిరుపతి,అనంతపురం, కడప, ప్రతి చోట నాయకులే చిల్లరగా వ్యవహరించారు అని తెలిపారు టిడిపి కార్యకర్తలను బెదిరించి కొట్టడం చేయడం జరిగిదన్నారు. టిడిపి కార్యకర్తలను బెదిరించిన సందర్భాలు నియోజవర్గాలలో చాలా ఉన్నాయి. జూన్ 4వ తేదీన జరిగే ఎలక్షన్ కౌంటింగ్ సజావుగా జరగాలంటే సీఎస్ గా ఉన్న జవహర్ రెడ్డిని విధుల నుంచి తప్పించి నిష్పక్షపాతంగా ఉన్న అధికారులను నియమించాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్. టిడిపి పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి పి ఎస్ ఎస్ సుబ్బరాజు, పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి మారుతి యాదవ్, గాండ్ల రాష్ట్ర కార్యదర్శి బీసీ నాయకుడు రామకృష్ణ,బీసీ నాయకుడు మహేష్ కుమార్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధుని జయంతి వేడుకలు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :మానవతా మూర్తి తొలి సామాజిక విప్లవకారుడు మహనీయుడు బుద్ధుని 2568వ జయంతి సందర్భంగా గురువారం కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నందు బుద్ధ పౌర్ణమి వేడుకలు బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా పోరుమామిళ్ల శాఖ ఆధ్వర్యంలో బుద్ధుని చిత్ర పటానికి పూలమాలల తో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బుద్దిస్ట్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇండ్ల రామ సుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా సీనియర్ దళిత నాయకులు ఓ యస్ వి ప్రసాద్ మాట్లాడుతూ బాల్యంలోనే బాణం దెబ్బకు విలవిల లాడినహంసను కట్టు కట్టి పక్షిని కొట్టిన వాడిది కాదని , కాపాడిన వాడిదే పక్షి అని రాజ సభలో నిరూపించిన వారు బుద్ధుడు అని, ఆయన సేవలు మరువలేనివి ఆయన కొనియాడారు.అనంతరం బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు అజయ్ బాబు మాట్లాడుతూ బాల్యంలోనే రెండు రాజ్యాల మధ్య నదీజలాల వివాదాన్ని చర్చల ద్వారా పరిష్కరించిన వాడని, మానవ కళ్యాణానికి భార్యా బిడ్డలను వదిలి మహాభి,నిష్క్రమణ చేసిన వాడు,తమను వదిలి వెళుతున్నందుకు రథసారథి చెన్నుడి తో పాటు అశ్వం కంథకను కూడా ఏడ్పించిన వాడు,పెంచిన తల్లి గౌతమి పేరునే తన పేరుగా చేసుకున్న మహాజ్ఞాని బుద్ధుడు బోధించిన తాను జ్ఞానం పొందిన బోధి వృక్షం గుర్తు వచ్చేలా పేరు స్తిర పడిన వాడని ఆయన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను అనుసరించాలని ఆంధ్ర ప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర వెల్ఫేర్ సెక్రెటరీ యోహాను పిలుపునిచ్చారు. సి.ఓబయ్య ,జిల్లా నాయకులు బండి జకరయ్య భాస్కర్ రెడ్డి ముత్యాల చెన్న రాయుడు, నాయకులు పఠాన్ అబ్దుల్ రహీంఖాన్(రంగారెడ్డి) కారు ప్రసాద రావు, షేక్ మహబూబ్ బాషా, ఖాసిం, టీచర్ వెంకట్రామిరెడ్డి పలువురు నాయకులు కార్యకర్తలు మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు..

# పుష్పగిరి భవిష్యత్తులో విశేష ఆదరణ పొందతుంది

## శ్రీశ్రీశ్రీ సుధీరానంద సరస్వతి స్వామీజీ



చెన్నూరు, మేజర్‌న్యూస్: రాబోయే రోజుల్లో లక్షల మందితో ఈ యొక్క గిరి ప్రదక్షిణ కార్యక్రమం జరుగుతుందని శ్రీశ్రీశ్రీ సుధీర్ ఆనంద సరస్వతి స్వామీజీ సంకల్పించారు.శ్రీ పుష్పగిరి మహాక్షేత్రంలో ప్రతి పౌర్ణమికి గిరిప్రదక్షిణ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం పూజ్య శ్రీ సుధీరానంద సరస్వతి స్వామీజీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్వామీజీ వారు మొట్టమొదట పాదరాయి వద్ద పూలమాల,కాయా,కర్పూరం సమర్పించి వైభవ హారతి ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా స్వామీజీ వారు మాట్లాడుతూ ఈ క్షేత్రం పూర్వ వైభవం తో విరాజిల్లాలనీ, భక్తులు సుఖశాంతులతో ,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలనీ కోరారు.అనంతరం మంచి సంకల్పంతో గిరి ప్రదక్షిణ ప్రారంభమై 11 కిలోమీటర్లు భక్తిపారవశ్యంతో సాగింది. ఈ సందర్భంగా స్వామివారు మాట్లాడుతూ పుష్పగిరి అంటే వికసించినటువంటి,పరిణతి చెందినటువంటి సుగంధ పరిమళాలను అందించే దివ్యమైన క్షేత్రమని అన్నారు.భగవంతుడు సర్వంతర్యామి అనీ వివరించారు. మనం కూడా అందరి పట్ల సమ భావన కలిగి ఉండాలని,అందరి మంచి కోరాలని చెప్పారు.ఈ గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని భారవి గారు మరియు వారి టీం చాలా గొప్ప సంకల్పంతో కష్టనష్టాలు ఎదుర్కొంటూ ఈ యొక్క మహత్కార్యాన్ని ముందుకు నడిపిస్తూ ఉండడం, వీరికి తోడుగా ఎంతోమంది దాతలు ముందుకు రావడం చాలా సంతోషదాయకమని స్వామి ఆశీర్వదించారు. స్వామీజీ భక్తులతో కలసి 11 కిలోమీటర్లు నడుస్తూ చక్కటి ప్రవచనాలు బోధిస్తూ గిరి ప్రదక్షణ పూర్తి చేశారు. తదనంతరం చెన్నకేశవ స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చూసి అన్నదాత సుఖీభవ అంటూ ప్రసాదం స్వీకరించి భక్తులను ఆశీర్వదించారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన ఈ క్షేత్రానికి మమ్మల్ని ఆహ్వానించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని స్వామీజీ చెప్పారు.గిరిప్రదక్షిణ చాలా అద్భుతంగా సాగిందని భవిష్యత్తులో లక్షల మంది ఈ యొక్క మహా గిరిప్రదక్షిణ అనే యజ్ఞంలో పాల్గొంటారని స్వామి అనుగ్రహ భాషణం చేశారు.పోలీసు వారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గస్తీ నిర్వహించారు అలాగే మెడికల్ సిబ్బంది స్వల్ప అస్వస్థకు గురైన భక్తులకు మందులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆవుల బసిరెడ్డి, మెట్టుపల్లి తులసీశ్వర్ రెడ్డి, రాఘవేంద్ర వర్మ, సునీల్,కూన ఈశ్వర్ రెడ్డి, ఉదయ్, భాస్కర, ప్రసాద్, న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు బొగ్గుల గుర్రప్ప నాయుడు, భాకరాపురం ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# గరుడ వాహనంపై చెన్నకేశవ స్వామి



రాజుపాళెం,మేజర్ న్యూస్: వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా సాగుతున్నాయి. గురువారం రాత్రి గరుడోత్సవం వైభవంగా సాగింది. ప్రత్యేక పుష్పాలతో అలంకరించిన గరుడ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి భక్తులకు దర్శనమిచ్చాడు. ఆలయ పురవీధుల్లో మంగళ వాయిద్యాలు భక్తుల గోవింద నామ స్మరణతో స్వామి వారి వాహన సేవ కొనసాగింది. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన గరుడోత్సవం లో చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉదయం పల్లకి సేవలో స్వామివారి ఉత్సవం జరిగింది గరుడోత్సవం పురస్కరించుకొని స్వామి అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు గరుడొత్సవం రోజు సాంప్రదాయ పద్ధతిలో దేవస్థానం చైర్మన్ బుక్కసముద్రం జగదీశ్వర రెడ్డి కుటుంబ సభ్యులు స్వామి అమ్మవార్లకు పూలమాలలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం ఆవరణంలో రాత్రి తాడిపత్రి వందన కూచిపూడి అకాడమీ వారిచే రామ కనివేమిరా అంటూ బాలికల భరతనాట్యం కార్యక్రమం అలరించింది ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు జి రెడ్డి అంజని కుమారి గోపాయపల్లె సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి కార్య నిర్వహణ అధికారి బి.వి నరసయ్య ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామమోహన్ తదితరులు పాల్గొన్నారు



# ఓట్ల లెక్కింపు రోజు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

## సెక్షన్ 144 ను పక్కాగా అమలుకు సిద్ధంగా ఉన్నాం

### జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్, జిల్లా ఎస్పీ కృష్ణారావు




రాయచోటి, మేజర్‌న్యూస్: ఓట్ల లెక్కింపు రోజు శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఓట్లు లెక్కింపు రోజున శాంతి భద్రతలపై జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ జిల్లా ఎస్పీ కృష్ణారావుతో కలిసి ఆర్వోలు, రాయచోటి, మదనపల్లి, రాజంపేట డిఎస్పీలు మరియు ఇతర పోలీసు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ జూన్ 4 న ఆర్వోలు మరియు డీఎస్పీలు సమన్వయంతో శాంతిభద్రతలను పరిరక్షించాలని, సెక్షన్ 144 ను పటిష్టవంతంగా అమలు చేయాలని, ఎటువంటి సమస్య రానివ్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 6వ తారీకు వరకు సెక్షన్ 144 అమలులో ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు రోజున మూడంచల భద్రతతో కూడిన అవసరమైన బారికేడింగు, సెక్షన్ 144 అమలు తదితర అంశాలపై పూర్తి ప్రణాళికతో సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు. శాంతి భద్రతల విషయంలో ఎక్కడ ఏ చిన్న పొరపాటు లేకుండా చూసుకోవాలని డిఎస్పీ లను మరియు ఇతర పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణరావు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతా గందరగోళం... ఆహ్లాదానికి తావు ఎక్కడ?



బద్వేలు మేజర్ న్యూస్: ఉరుకుల పరుగుల పట్టణ జీవితంలో ప్రజలకు కాసింత ఊరట నిచ్చేది ఉద్యానవనాలు పూర్వం వృక్ష సంపద అధికంగా ఉండే కాలంలో పట్టణ పరిసర ప్రాంతాల్లో సైతం భారీ వృక్షాలు వీధి అరుగులు అక్కడక్కడ కనిపించేవి మారుతున్న కాలంతోపాటు వృక్ష సంపద కనుమరుగు కావడం కాంక్రీట్ జంగిల్ వంటి పట్టణాలలో అడుగు స్థలం దొరికిన అణువుగా మార్చుకొని నివాస గృహాలు కట్టుకుంటున్న నేటి కాలంలో వీధి అరుగులు ఎప్పుడో అంతరించిపోయాయి. బద్వేలు పట్టణంలో 80 వేలకు పైచిలుకు జనాభా ఉన్నప్పటికీ నగరం మొత్తం మీద కాసేపు సేద తీరేందుకు అనువైన ప్రదేశమే కరువైంది సాధారణంగా గ్రామపంచాయతీలు మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన అనంతరం మున్సిపల్ పార్కులను ఏర్పాటు చేయడం రివాజు బద్వేలు మున్సిపాలిటీ ఏర్పడి ఏండ్లు గడుస్తున్నా ఎడాపెడా పన్నులు రాబట్టుకోవడం మినహాయించి స్థానికులకు ఉపయోగకరమైన పని ఏది చేసిన దాఖలాలు లేవు కలుషిత వాతావరణం ఎరువులతో పండించిన పంటలు తదితర కారణాలవల్ల బీపీ షుగర్ థైరాయిడ్ ఊబకాయం వంటి శారీరక సమస్యలతో ఉదయం పూట వ్యాహాలికి వెళ్లాలంటే పట్టణంలో సరైన ప్రదేశం లేదు తప్పనిసరి పరిస్థితులలో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల సిద్ధవటం రోడ్డు లోని మార్కెట్ యార్డు మైదుకూరు రోడ్డు లోని ఎస్ బి వి ఆర్ కళాశాల వంటి ప్రాంతాలను స్థానిక ప్రజలు మార్నింగ్ వాక్ కోసం ఎన్నుకుంటున్నారు వయోవృద్ధులు నడివయస్కులు గందరగోళంగా ఉన్నా పట్టణ వాతావరణం నుంచి వేరుపడి కాసేపు సేద తీర్చుకునేందుకు పట్టణంలో ఏ విధమైన ఉద్యానవనం లేదు శారీరక దారుణ్యంపై ఆధారపడి ఎంపికయ్యే ఉద్యోగాల కోసం యువత ప్రధాన రహదారుల వెంటే పరిగెత్తుతూ కనిపించడం బద్వేలు పట్టణంలో సాధారణమైన అంశం పట్టణానికి నాలుగు పక్కల విస్తృతంగా ఉన్న డీకేటి స్థలాలు నివాస ప్రాంతాలుగా మారి కబ్జాదారులకు కాసులు కురిపిస్తూ ఉండగా పట్టుమని పది నిమిషాలు సేద తీరేందుకు మున్సిపల్ పార్కు వంటి నిర్మాణాని చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నప్పటికీ సంబంధిత మునిసిపల్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు జిల్లాలో ప్రధానమైన కడప ప్రొద్దుటూరు వంటి పట్టణాలలో ప్రజలకు అందుబాటులోనే మున్సిపల్ పార్కులు కనిపిస్తాయి నానాటికి విస్తరిస్తున్న పట్టణ జనాభా పట్టణ పరిధి వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని ఎన్జీవో కాలనీ సమీపంలో కానీ నగరానికి కూతవేటు దూరంలో ఉన్న సాయిబాబా గుడి సమీపంలో గాని నాలుగైదు ఎకరాల విస్తీర్ణంలో ఒక మంచి ఉద్యానవనాన్ని నిర్మించి యువకులు వ్యాయామం చేసుకునేందుకు పరికరాలను పిల్లలు ఆడుకునేందుకు జారుడు బల్లలు ఉయ్యాలలు వంటి పరికరాలను ఏర్పాటుచేసి నీడనిచ్చే చెట్లను సేద తీరెందుకు సిమెంటు బల్లలను నిర్మిస్తే స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.ఈ సందర్భంలో మనం చెప్పుకోవలసిన విషయం ఏమిటంటే బద్వేలు పట్టణం గ్రామ పంచాయతీగా ఉన్న కాలంలోనే ప్రస్తుతం కూరగాయలు మార్కెట్ ఉన్న ప్రాంతంలో యువకుల శారీర దారుణ్యం కోసం దండాలు బస్కీలు తీసేందుకు వ్యాయామ పరికరాలతో మైదాన ప్రాంతం ఉదయం పూట వార్తాపత్రికలు చదువుకునేందుకు గ్రంథాలయం వంటి ఏర్పాట్లు ఉండేవి మున్సిపాలిటీ అయిన తర్వాత మాత్రం పట్టణ ప్రజల సౌకర్యాల మాట అటు ఉంచి పన్నుల బాదుడు మినహా మరే ఇతర చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది కోట్లాది రూపాయలు పట్టణానికి నిధులు మంజూరు చేశామని చెప్పుకునే నాయకుల సైతం ఈ అంశం గురించి ఆలోచించకపోవడం శోచనీయం వీలైనంత త్వరగా అందరికీ అందుబాటులో ఒక మంచి మున్సిపల్ పార్కును ఏర్పాటు చేసి స్థానిక ప్రజలకు తోడ్పడాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.